సమావేశంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, ఏప్రిల్ 8 : పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు పని చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సంగెం మండల బీఆర్ఎస్ నాయకులతో హనుమకొండలోని ఆయన నివాసంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. నాయకులు అందరి కలుపుకుని పోయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని గడప గడపకూ తీసుకెళ్లాలన్నారు. పార్టీకి నమ్మకద్రోహం చేసి వెళ్లి పోయిన వారితో నష్టం లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, మాజీ సర్పంచ్ పులుగు సాగర్‌రెడ్డి, బోంపెల్లి దిలీప్‌రావు, గుగులోత్ వీరమ్మ, కోడూరి సదయ్య, కక్కెర్ల కుమారస్వామి, శాబోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేయిస్తంభాల గుడిలో ఉగాది ఉత్సవాలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 8 : చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో క్రోధి నామ సంవత్సరం ఉగాది నుంచి ఈ నెల 17న శ్రీరామనవమి వరకు ఉత్సవాలు మహావైభవంగా నిర్వహించనున్నట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. ఉగాది సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేసి, ఉగాది పచ్చడి ప్రసాద పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం పంచాంగ శ్రవణం, కవిసమ్మేళనం ఉంటుందని తెలిపారు. ఈ నెల 17న శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణ వేడుక నిర్వహించనున్నట్లు వివరించారు. దాతలుగా కేవీస్ రవీంద్రనాథ్-అనురాధ, అర్కటి విజయరాజ్-విజయలక్ష్మి, ప్రముఖ న్యాయవాది కర్రె రవీంద్ర నాథ్-వసంత దంపతులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

47వ డివిజన్‌ను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే నాయిని

కాజీపేట, ఏప్రిల్ 8 : గ్రేటర్ 47వ డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట 47 వ డివిజన్ పరిధిలోని ఇంపిరియర్ కాలనీలో సోమవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయ శ్రీ రజాలీ, మాజీ కార్పొరేటర్లు రావుల సదానందం, సుంచు అశోక్, గోల్కొండ రాంబాబు, గుంటి కుమారస్వామి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అజీజ్‌ఖాన్, నాయకులు షేక్ అజ్గర్, పీ ఆంజనేయులు, ఇప్ప శ్రీకాంత్, సిరిల్ లారెన్స్, మేకల ఉపేందర్, పసునూరి మనోహర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA

S.O.P.No. 2 of 2024

Between:
Nalubola @ Kanneboina Supraja and others ...Petitioners
And
Kannebina Saroja and others ...Respondents

NOTICE

To
R-4) Whomsoever it may concerned
Please take notice that the above S.O.P.No.2/2024 filed by the petitioners for issuance of succession certificate and the same is posted for appearance on 18-04-2024, if anybody have any claims or objections, they may appear on 18-04-2024 either in person or through an advocate before the Hon'ble Principal Senior Civil Judge Court, Hanumakonda at 10.30 AM. If anybody fails to appear on 18-04-2024 the matter will be decided as per the documents available on record.

// BY ORDER OF THE COURT //
Sd/- **P.V. VIDYADHAR RAJ**
Advocate, Hanumakonda.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wardens (Female)-4, Telecallers-2, Attractive Salary for deserved candidates. Contact: SUVIDYAA Jr. College, for girls, Nakkalagutta, HNK, Cont: 8885599155, 8885599166,
NTW-323235

CHANGE OF NAME

★I, SADANANDAM MIYYAPURAM, R/o. 2-50, Tekumatla, Jayashankar Bhupalpally-506 356, T.S. Changed My Name as SADANANDAM MIYAPURAM, S/o. Miyapuram Shankaraiah.
NT-328970

★I, HARISH KUMAR MIYYAPURAM, R/o. 2-50, Tekumatla, Jayashankar Bhupalpally-506 356, T.S. Changed My Name as MIYAPURAM HARISH KUMAR, S/o. Sadanandam Miyapuram.
NT-328970

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

తాగునీటిపై హెల్ప్ డెస్క్

పరకాల, ఏప్రిల్ 8 : మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యలపై హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించినట్లు చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ తెలిపారు. వేసవి దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో నీటి సరఫరాలో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. నీటి సరఫరాతోపాటు లీకేజీ సమస్యలు ఏవైనా ఉంటే 9989091103 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఆటో కిరాయికి రానన్నందుకు..

వ్యక్తి దాడిలో ఆటో డ్రైవర్ మృతి

వర్ధన్నపేట, ఏప్రిల్ 8 : మండలంలోని రామవరం గ్రామంలో ఆటో డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దురిశెట్టి కుమార్(38) ఆటోను నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. మూడు రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన బాలబోయిన సోమయ్య ఆటో కిరాయికి రావాలని కుమార్‌ను అడుగగా, వీలుకాదని చెప్పాడు. దీంతో సోమయ్య కుమార్‌ను తిట్టడంతో పాటు బెదిరించాడు. ఈ క్రమంలో కుమార్ రోడ్డుపై నుంచి వెళ్తున్న సమయంలో సోమయ్య అడ్డగించి కర్రతో దాడి చేయగా, అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే స్థానికులు కుమార్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. భార్య రాజకోమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సోమవారం రామవరంలో సీఐ సూర్యప్రకాశ్, ఎస్సై ప్రవీణ్ విచారణ చేపట్టారు. మృతుడికి భార్య, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మద్యం స్వాధీనం

ఐనవోలు, ఏప్రిల్ 8 : మండలంలోని పున్నేల్ గ్రామంలోని బెల్ట్ షాపుపై పోలీసులు సోమవారం దాడి చేశారు. పున్నేల్ గ్రామానికి చెందిన రావుల రాజు అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తుండగా, దాడి చేసి సుమారు రూ. 7,821 విలువైన మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

ఐస్‌క్రీమ్‌లో కల్తీ జరుగలేదు

నెక్కొండ, ఏప్రిల్ 8 : నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్‌లో ఐస్‌క్రీమ్‌లో మూత్రం, వీర్యం కలిపి విక్రయిస్తున్నట్లు వచ్చిన అభియోగాల్లో వాస్తవం లేదని సహాయ ఆహార నియంత్రణాధికారి అమృతశ్రీ తేల్చారు. ఈ మేరకు సోమవారం రాత్రి ప్రకటన విడుదల చేశారు. నెక్కొండలోని సదరు ఐస్‌క్రీమ్ బండి నుంచి ఐస్‌క్రీమ్, బాదం మిల్క్, ఫ్రూట్ సలాడ్, బాదం షేక్ నమూనాలను సేకరించి పరీక్షల కోసం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఆహార, ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలకు పంపించామన్నారు. వీటిలో ఆనవాళ్లు కన్పించలేదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, ఏప్రిల్ 8 : అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో డీఈవో వాసంతి, డీఆర్డీవో కౌసల్యాదేవితో కలిసి కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేసి త్వరితగతంగా పనులు చేపట్టాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు పునఃప్రారంభమయ్యే వరకు పనులు పూర్తి చేయాలన్నారు. కమిటీల ఆధ్వర్యంలో రూ.25 వేలలోపు మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరా తదితర పనులు వచ్చే నెల 10 లోపు పూర్తవ్వాలన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ ఆఫీసర్ హవేలీ రాజు పాల్గొన్నారు.

వరంగల్ కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్..

వరంగల్ జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. క్రోధి నామ సంవత్సరంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు.

మే 1 నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 8 : హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరాలకు 4 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలు అర్హులని పేర్కొన్నారు. అలాగే, నెల రోజుల పాటు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు పీడీలు, పీఈటీలు లేదా అనుభవజ్ఞులైన (సీనియర్) క్రీడాకారులు ఈ నెల 25 వరకు డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాగా, జేఎన్ఎస్‌లో వివిధ క్రీడాంశాల్లో అనుభవజ్ఞులైన కోచ్‌ల ద్వారా తాత్కాలిక రుసుము పద్ధతిన నిర్వహించనున్న వేసవి క్రీడాశిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు రోజు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో ఇంటి వద్ద మొబైల్ ఫోన్లతో కాలక్షేపం చేయకుండా క్రీడా మైదానాలకు వెళ్లి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.

మద్రాసులో కవితాగానం చేస్తున్న వరంగల్ కవయిత్రి అరుణ కీర్తిపతాకరెడ్డి

కవయిత్రి అరుణ కీర్తి పతాకరెడ్డికి ఉగాది సత్కారం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 8 : చెన్నైలోని మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రోధి నామ ఉగాది వేడుకల్లో హనుమకొండకు చెందిన కవియిత్రి కరాదుల అరుణ కీర్తిపతాక రెడ్డికి ఉగాది ప్రశంసాపత్రం అందజేశారు. విశ్వవిద్యాలయ రజతోత్సవంలో భాగంగా జరిగిన కవి సమ్మేళనంలో అరుణ తన కవితను వినిపించారు. ఆమె ప్రతిభను గుర్తించిన తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య విస్తాలి శంకర్రావు, సినీ గేయ రచయిత భువనచంద్ర ఆమెకు ఉగాది సత్కారం అందజేసి, ప్రశంసాపత్రం పంపిణీ చేశారు.

ఘనంగా కవి సమ్మేళనం

గిర్మాజీపేట, ఏప్రిల్ 8 : స్టేషన్‌రోడ్‌లోని శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ సోనబోయిన సతీశ్ అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. రామునితత్వం గురించి కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులందరూ విస్తృతమైన కవిత్వాలు రాశారు. కవులకు కళాశాల సెక్రటరీ ఆచార్య చిలకమారి సంజీవ, పాలకవర్గ సభ్యుడు బండారు ఉమామహేశ్వరరావు ప్రశంసాపత్రాలు అందించి సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఆకారపు హరీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించుకోవాలి

హనుమకొండ, ఏప్రిల్ 8 : నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సైన్స్‌తోనే సాధ్యమైందని, సైన్స్‌పై విద్యార్థులు ఎక్కువగా ఆసక్తిని పెంపొందించుకోవాలని సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డాక్టర్ మోహన్‌రావు అన్నారు. సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సైన్స్ విభాగం అధ్యాపకులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో డాక్టర్ మోహన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిజనిర్ధారణ కోసం సైన్స్‌ను ఆశ్రయిస్తారన్నారు. టెక్నాలజీతో పాటు సైన్స్‌ని కూడా పెంపొందించుకుంటే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కేయూ వీసీ తాటికొండ రమేశ్ మాట్లాడుతూ అధ్యాపకులు తమకున్న అవకాశాన్ని అందిపుచ్చుకునేలా తరగతి గది పరిశోధనకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ మానవ అభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేశ్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, సైన్స్ విభాగం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

హనుమకొండ, ఏప్రిల్ 8 : 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. సోమవారం హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో కొత్త ఓటర్ల నమోదు, ఓటింగ్ శాతాం పెంచడంపై స్వీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి, డీపీవో లక్ష్మీ రమాకాంత్, కేడీసీ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, డీఎల్పీవో సుదర్శన్, ఎంపీవో రవిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వినోద్‌రావు పాల్గొన్నారు.

16న నగరంలో 5కే రన్

హనుమకొండ, ఏప్రిల్ 8 : ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేసేందుకుగాను చైతన్యం చేసేలా స్వీప్ ఆధ్వర్యంలో ఈ నెల 16న 5కే రన్ నిర్వహించనున్నట్లు ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో 5కే రన్ కార్యక్రమం నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు హనుమకొండ జేఎన్ స్టేడియం నుంచి కలెక్టరేట్ వరకూ 5కే రన్ సాగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, గ్రేటర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీఐఎస్‌వో అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వసంత నవరాత్రోత్సవాలు

వరంగల్, ఏప్రిల్ 8 : నగరంలోని భద్రకాళీ ఆలయంలో మంగళవారం నుంచి 17 వరకు వసంత నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో శేషుభారతి తెలిపారు. కాగా, ఉగాది పండుగ రోజున చేసే పచ్చడి కోసం కుమ్మరి సంఘం నాయకులు కొత్త కుండలను భద్రకాళీ అలయానికి అందజేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మూర్తి, జిల్లా అధ్యక్షుడు ఆర్ కుమార స్వామి, ప్రతినిధులు నాగరాజు, బీ శ్రీకాంత్, సముద్రాల రాజ్‌కోటి పాల్గొన్నారు.

ధాన్యం నాణ్యతా ప్రమాణాలపై అవగాహన

నెక్కొండ, ఏప్రిల్ 8 : నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌ను జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ సోమవారం సందర్శించి ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించారు. కోతల సమయంలో ధాన్యంలో తేమశాతం 23 నుంచి 26వరకు ఉంటుందని, నూర్చిడి అయిన వెంటనే ధాన్యాన్ని టార్పాలిన్ లేదా ప్లాస్టిక్ పట్టాలపై ఆరబెట్టాలన్నారు. దీంతో గింజ నల్లగా కాకుండా ఉంటుందన్నారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ కన్సల్టెంట్ సారంగం, వ్యవసాయాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల మరమ్మతులో జాప్యం వద్దు

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 8 : చెత్త తరలింపు వాహనాల మరమ్మతులో జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం బాలసముద్రంలోని వాహనాల మరమ్మతు షెడ్‌ను ఆమె తనిఖీ చేశారు. మరమ్మతు కోసం షెడ్‌కు వస్తున్న వాహనాల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. షెడ్ పరిసరాల్లో సీసీ కెమెరాలను అమర్చాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ వెంట సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈ సంతోష్‌కుమార్, ఏఈ సంతోష్‌కుమార్ ఉన్నారు.

ఆన్‌లైన్ బుక్స్ డెలివరీ పేరుతో మోసాలు

సుబేదారి, ఏప్రిల్ 8 : హనుమకొండ చౌరస్తాలోని జుబేర్ బుక్ స్టాల్ పేరుతో ఆన్‌లైన్‌లో బుక్స్ డెలివరీ చేస్తామని కొందరు సైబర్ నేరస్తులు మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీశ్ ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరస్తులు జుబేర్ బుక్‌స్టాల్ షాప్ ఫొటోపై ఫోన్ నంబర్ పెట్టి ఆన్‌లైన్ ద్వారా బుక్స్ డెలివరీ చేస్తామని, ఆన్‌లైన్‌లో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలని మోసాలకు పాల్పడున్న విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఇలాంటి మోసాలు జరిగితే వెంటనే సైబర్ క్రైం టోల్‌ఫ్రీ నంబర్ 1930 కాల్ చేయాలని ఇన్‌స్పెక్టర్ సూచించారు.

గోడను తొలగించాలని నిరసన

గిర్మాజీపేట, ఏప్రిల్ 8 : నగరంలోని 33వ డివిజన్‌లో మేదరివాడ వెనుకాల ఉన్న జీడబ్ల్యూఎంసీ రోడ్డుకు అడ్డంగా కొందరు గోడ నిర్మించారు. దీంతో విద్యార్థులు, కార్మికులు, గృహ యజమానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో సోమవారం గోడను తొలగించాలని నిరసన తెలిపారు. మంత్రి కొండా సురేఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు, తహసీల్దార్ చర్య లు తీసుకోవాలని కోరారు. స్థానికులు మైసయ్య, సాంబయ్య, బ్రహ్మం, రా జు, ప్రసాద్, టింగిలికార్ మహేశ్, నరేందర్, పృథ్వీ, దేవేందర్, శ్రీను పాల్గొన్నారు.

విద్య లక్ష్యం విద్యార్థి వికాసం

తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 8 : విద్య లక్ష్యం విద్యార్థి వికాసం, ఉపాధి, ఆత్మవిశ్వాసం కావాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అన్నారు. కేయూ సెనేట్‌హాల్‌లో విశ్రాంత బోధనా సిబ్బంది సంఘం అధ్యక్షుడు ఏ సదానందం అధ్యక్షతన నిర్వహించిన సింపోజియంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో 99 కాలేజీలు న్యాక్ గ్రేడింగ్ పొందాయన్నారు. దేశంలోనే బెస్ట్ ప్రాక్టీసుగా దోస్త్ ఉంది అన్నారు. అన్ని కాలేజీలు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తున్నాయన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ విద్యను అందించడం ప్రభుత్వ సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రొఫెసర్ కోదండరామ్, కేయూ వీసీ తాటికొండ రమేశ్, యూజీసీ విశ్రాంత చైర్మన్ సుఖదేవ్, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అధ్యక్షుడు సీహెచ్ మోహన్‌రావు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి మాజీ అధ్యక్షుడు టీ పాపిరెడ్డి, కే వెంకటనారాయణ, బోధనా, బోధనేతర సిబ్బంది, ఒప్పంద, పార్ట్‌టైం అధ్యాపకులు విశ్రాంత బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ పుస్తకం ఆవిష్కరణ

హనుమకొండ : వడ్డేపల్లిలోని పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ జీ రజిత రాసిన మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ పుస్తకాన్ని రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఈ పుస్తకం దిక్సూచిగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బీ చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పార్వతి, డాక్టర్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి 'ప్రేరణ' ఎంపికలు

కరీమాబాద్, ఏప్రిల్ 8 : ప్రేరణ ఉత్సవ్ -2024 కార్యక్రమంలో భాగంగా సోమవారం మామునూరులోని నవోదయ విద్యాలయంలో వరంగల్, ములుగు జిల్లాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేశారు. వరంగల్ జిల్లా నుంచి 15 మంది బాలురు, 15 మంది బాలికలు అలాగే ములుగు జిల్లా నుంచి 15 మంది బాలికలు, 6 గురుగు బాలురు ఎంపిక అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. వీరు గుజరాత్‌లో జరుగనున్న ప్రేరణ ప్రయోగాత్మక అభ్యసన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి మాలోత్ సారయ్య నాయక్ పాల్గొన్నారు.

లారీ ఓనర్‌పై దాడి

గీసుగొండ, ఏప్రిల్ 8 : లోడింగ్ నిబంధనలను ఉల్లంఘించిన విషయాన్ని నిలదీసినందుకు లారీ ఓనర్‌పై దాడిచేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధితుడు రాకేశ్‌సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. లారీ అసోసియేషన్ తీర్మానానికి వ్యతిరేకంగా అధికంగా లోడ్ చేస్తుంటే ప్రశ్నించినందుకు అసోసియేషన్ అధ్యక్షుడు ఫిరోజ్‌అలి ప్రోద్బలంతో అతడి బంధువులు ఎండీ ఫారుక్ అలీ, ఎండీ యాకుబ్, ఆసీఫ్ అలీలు తనపై దాడి చేశారని రాకేశ్‌సింగ్ ఆరోపించారు. వెంటనే 100 డయల్ చేయడంతో పోలీసులు ఘటనా స్థలాకి చేరుకుని చికిత్స నిమిత్తం తనను ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయమై సీఐ పవన్‌కుమార్‌ను వివరణ కోరగా ఇరువురు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిపారు.

పరిహారం పొందారు.. కాల్వలను పూడుస్తున్నారు

- **కాల్వల భూములు అన్యాక్రాంతం**
- **చోద్యం చూస్తున్న అధికారులు**

నల్లబెల్లి, ఏప్రిల్ 8 : రంగాయచెరువు ఉపకాల్వలను రైతులు పూడ్చివేస్తూ ప్రభుత్వ భూములను సాగు భూములుగా తయారు చేస్తున్నారు. మండలంలోని రుద్రగూడెం గ్రామ సమీపంలో 67 మంది రైతులు రంగాయ చెరువు ప్రాజెక్టులో భూములు కోల్పోగా, ఎకరాకు రూ.9 లక్షల చొప్పున పరిహారం పొందారు. పరిహారం తీసుకున్న రైతు వక్కల రవి రంగాయచెరువు ఉపకాల్వను పూడ్చి వేశాడు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో కేసీఆర్ ప్రభుత్వం రూ. 305 కోట్లతో టీఎంసీ నీటి సామర్థ్యంతో రంగాయచెరువు ప్రాజెక్టును నిర్మించింది. ప్రాజెక్టుకు 14 కిలోమీటర్ల పొడవు కుడి కాల్వ, 16 కిలోమీటర్ల ఎడమ కాల్వలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేసింది. గొలుసుకట్టు చెరువులను నింపేందుకు ఉపకాల్వలను నిర్మించింది. ఈ క్రమంలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందించింది. అయితే కాంట్రాక్ట్ ద్వారా పనులు చేజిక్కించుకున్న రెండు ప్రధాన పార్టీలకు చెందిన కాంట్రాక్టర్లు(నేతలు) కుడి ఎడమ కాల్వలతో పాటు ఉపకాల్వల నిర్మాణ పనుల్లో జాప్యం చేశారు. అలాగే పనులు చేయకుండానే కోట్ల రూపాయలు కాజేశారని మండల ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. అంతేగాక ప్రభుత్వం నుంచి పరిహారం పొందిన భూ నిర్వాసితులు ఏకంగా ఉపకాల్వలను పూడ్చి వేస్తున్నారు. ఈ తతంగం సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు మండలంలో బాహాటంగా చర్చ జరుగుతున్నది. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ డీఈ రవితో పాటు ఏఈ పవిత్రను వివరణ కోరగా, తమకు రంగాయచెరువు ఉపకాల్వల నిర్మాణం గురించి తెలియదని చెప్పారు.

రంగాయచెరువు ఉప కాల్వను పూడుస్తున్న రై